# పుస్తక ప్రియులకు మహదవకాశం

| | కథా సంపుటాలు - సంకలనాలు | రచయిత | | అసలు ధర | తగ్గింపు ధర |
|---|---|---|---|---|---|
| 1. | రసికరాజ తగువారము కామా? | వసుంధర | . . . | రు. 72-00 | రు. 60-00 |
| 2. | నేనూ-చీకటి (నవల) | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 3. | కాశీభట్ల వేణుగోపాల్ కథలు | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 4. | కథామహల్ - 2001 | 20 మంది రచయితలు | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 5. | బ్రెయిన్ డ్రెయిన్ (అను) అమెరికా మజిలీ కథలు | కవన శర్మ | . . . | రు. 75-00 | రు. 60-00 |
| 6. | కథామహల్ - 2002 | 38 మంది రచయితలు | . . . | రు. 116-00 | రు. 95-00 |
| 7. | 'రచన' కార్టూన్లు | 79 మంది కార్టూనిస్టులు | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 8. | దిగంతం *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 9. | మంచుపూవు *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 10. | చిరునవ్వు వెల ఎంత? *(హాస్య కథలు)* | వసుంధర | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 11. | గణిత విశారద *(చిన్నపిల్లల నవల)* | అవసరాల రామకృష్ణారావు | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 12. | హంసగీతం *(చారిత్రాత్మక నవల)* | వివినమూర్తి | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 13. | ఈతరం స్త్రీ *(నవల)* | అర్నాద్ | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 14. | కథావాహిని - 2003 | 32 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 15. | తపన *(నవల) (రెండవ ముద్రణ)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 60-00 | రు. 50-00 |
| 16. | శ్రీరాముని దయచేతను.. *(నవల)* | వసుంధర | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 17. | కథావాహిని - 2004 | 34 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 18. | పసిడి మనసులు | జి. జానకీశాస్త్రి | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 19. | కథావాహిని - 2005 | 30 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 20. | 'రచన' అనువాద కథలు | 30 మంది రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 21. | 'రచన' అనువాద నవలలు | ముగ్గురు రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 22. | సాలెగూడు www.utopia.com *(నవల)* | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 24. | కథావాహిని - 2006 | 27 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 25. | కథాప్రహేళిక కథలు | వివిన మూర్తి | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 26. | ఔనా...! | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 27. | చంద్ర కార్టూన్లు | చంద్ర | . . . | రు. 120-00 | రు. 100-00 |
| 28. | విలువల వెల ఎంత? | ఎలక్ట్రాన్ | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 29. | ఐసిసియు *(నవల)* | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 30. | వీరవిక్రమార్కము (అను) బొమ్మలు చెప్పిన కథలు | పాలెపు బుచ్చిరాజు | . . . | రు. 80-00 | రు.70-00 |
| 31. | తెలుగు నాటక సాహిత్యం-హాస్యరస పోషణ | ఎన్. తారక రామారావు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 32. | కథావాహిని - 2007 | 26 మంది రచయితలు | . . . | రు. 130-00 | రు. 110-00 |
| 33. | కథావాహిని - 2008 | 24 మంది రచయితలు | . . . | రు. 130-00 | రు. 110-00 |
| 34. | అందేవ్ కథలు | అందే గోపాలకృష్ణమూర్తి | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 35. | కథావాహిని - 2009 | 36 మంది రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 36. | మా కుటుంబం *(హాస్యరచనా తోరణం)* | కవనశర్మ | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 37. | కోతి రాతలు *(ఇకిలింపుల హాస్య కదంబం)* | కవనశర్మ | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 38. | కథావాహిని - 2010 | 28 మంది రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 39. | దాసరి సుబ్రహ్మణ్యం రచనల సెట్ : | | | | |
| | - దాసరి సుబ్రహ్మణ్యం కథలు | 39 కథలు | | | |
| | - అగ్నిమాల *(పిల్లల బొమ్మల జానపద నవల)* | దాసరి సుబ్రహ్మణ్యం | | రు. 390-00 | రు. 360-00 |
| | - మృత్యులోయ *(పిల్లల రంగుల బొమ్మల జానపద నవల)* | దాసరి సుబ్రహ్మణ్యం | | | |
| 40. | మనిషి మరక | అక్కినపల్లి సుబ్బారావు కథలు | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 41. | ది ఎపిడమిక్ - హెచ్‌వైడి వైరస్ *(నవల)* | డా. చిత్తర్వు మధు | . . . | రు. 120-00 | రు. 100-00 |
| 42. | కథావాహిని - 2011 | 21 మంది రచయితలు | . . . | రు. 120-00 | రు. 100-00 |
| 43. | ఒకే ఒక్క మిథునం *(10 కాపీలు)* | శ్రీరమణ | . . . | రు. 400-00 | రు. 300-00 |

A SERVICE ORIENTED INSTITUTION ADMINISTRATED BY Y.V.S.R.S. SAI

మీకు కావలసిన పుస్తకాలను ఉదహరిస్తూ, వాటి ఖరీదుకు సరిపడా సొమ్మును ఎమ్.ఓ/డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా పంపితే, ఖర్చులు భరించి పోస్టులో కోరిన పుస్తకాలు పంపబడగలవు. రిజిష్టర్డు పోస్టులో పొందగోరిన వారు ప్రతి ఒక్క ఆర్డరుకు రూ. 17/- అదనంగా పంపాలి. **V.P.P. పద్ధతి లేదు.** DD to be drawn in favour of "VAHINI BOOK TRUST" payable at "Hyderabad".

వాహిని బుక్ ట్రస్ట్

సంపుటి:11
సంచిక :8
నవంబర్: 2011

# రచన
## ఇంటింటిపత్రిక

228

పేజీలు : 100
వెల :
₹ 25/-

ముఖచిత్రం : దీపావళి దివ్వెల పడతులు చిత్రకారుడు : కరుణాకర్

చిరునామా : 1-9-286/2/P; "యడ్లపాటివారి ఇల్లు"; విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర); హైదరాబాద్ - 500 044.
ఫోన్:(ఆ): 040 - 2707 1500 :: (ఇ): 040 - 2707 7599
*email : rachanapatrika@hotmail.com, rachanapatrika@gmail.com ; www.rachana.net*


సంపాదకీయం..... 5

## కథలు

కథాపీఠం కథ :: కుచేలుడు
- యోగానంద్ 25

ఇచ్చట కలలు అమ్మబడును - కర్రి శివాజి 31

విజయ పెళ్ళి
- పాలెపు బుచ్చిరాజు 36

వానాకాలం సాయంత్రం - 'వనమాలి' 40

కథాపీఠం కథ :: మరమనుషులు
- 'శైలజామిత్ర' 44

మమతానుబంధం - అల్లాడ స్నేహలత 58

అనువాద కథ : జోసెఫ్ తోట
ఒడియా : ఉత్తమ్ కుమార్ ప్రభాన్
తెలుగు : ఉషాసుందరి 66

నవ్వు - నవ్వించు
- మంధా భానుమతి 70

## అక్కడక్కడక్కడా

కార్టూన్లు

## సీరియల్ రచనలు

కుజుడి కోసం
- డాక్టర్ చిత్తర్వు మధు 12

పిల్లకోతి కిచకిచలు
- వై. శేషతల్పశాయి 76

ఆకాశవాణిలో నా అనుభవాలు
- డి. వెంకట్రామయ్య 90

అమెరి'కాకమ్మ'కబుర్లు
- వంగూరి చిట్టెన్ రాజు 95

## శీర్షికలు

ఉత్తరరచన 6

పజిలింగ్ పజిల్ - 228
నిర్వహణ : సుధామ 8

సాహితీ వైద్యం - వసుంధర 49

ఉత్తరరచన (**'మిథునం'** కథ మీద) 86

రచనాసమీక్ష - పి.వి.ఆర్. 93


వచ్చే సంచికలో .....

**'జ్యోతి' - 'కృష్ణసంచిక' - విశేషాలు!**

The Views, Opinions expressed and Statements made by the Writers, Authors and Readers need not necessarily be those of the Editor and Management of Rachana Entinti Patrika.
All disputes will come under the exclusive jurisdiction of respective Courts and Forums situated in Hyderabad City only.

**సలహాదార్లు**

కాళీపట్నం రామారావు
కవన శర్మ
అత్తలూరి నరసింహారావు
వసుంధర
కోడూరి శ్రీరామమూర్తి
కేతు విశ్వనాథరెడ్డి
డా. ఎన్. సురేంద్ర
వై. రాంబాబు & శాయి
డా. డి.వి.ఆర్. పూషా





**మార్కెటింగ్**

**పచిపాల మార్కెటింగ్**
3-6-136/6, స్ట్రీట్ నెం. 17
హిమయత్‌నగర్,
హైదరాబాద్-29
ఫోన్ : 040 - 40077558
మొబైల్ : 9848630702

**సంపాదకుడు**
**వై.వి.యస్.ఆర్.యస్.తల్పశాయి**

**అసోసియేట్ ఎడిటర్**
'హంసలేఖ'


***The Only Magazine Administered by Writers***


"ఏమైందంటే... పగ్గం కొరికే మన్మథ్ని పట్టుకోవాలి చూసేకన్నా అల్లరి మనిషి తోసికెళ్ళాంటే - దీని మార్గంలో తన మధుపర్కం కొంగుకి ముడేసికన్న మాట చెప్పి పిడికెడు వేరుశనక్కాయలు నా దోసిట్లో పోశాడు. నా ఒళ్ళు ఝల్లుమంది. గుండె తోసి ఉబ్బినట్టనిపించింది. "తిను తిను. బావుంటాయ్. కొన్ని సీసాకి ఉంటాయని తెచ్చాను." అన్నాడు. ఇంకా మాసమైనా కాలేదు - ఈ అబ్బాయికి ఎంత ధైర్యం - అనుకున్నా. ఓం ప్రథమంగా మా సావాసం అక్కడే మొదలైంది. పోలవడు మంచివాడే. పంచుకు తినే రకం అని గురి కుదిరింది. ఒట్టి పిల్లి అయినా పట్టుకొని దొంగచాటుగా తిన్న శనక్కాయల రుచి ఇప్పటికీ నా నాలిక మీద వుందిరా-"




'మిథునం' కథకు అనామక సూత్రధారియైన అప్పదాసు మేనల్లుడితో బుచ్చిలక్ష్మి పంచుకున్న తొలకరి వలపుల జ్ఞాపకం ఇది. సావాసం ప్రారంభమైన తొలినాడే భర్త 'పంచుకు తినేరకం' అని కుదిరిన గురి డెబ్బయ్ ఏళ్ల నిండు జీవితంలో సెలయేటి గల గలలా పొంగి పొరలింది. ఈ 'పంచుకు తినడం' తిండిలోనే కాదు – అనుక్షణం జీవితమంతా అని ఈ పాతిక పేజీల జీవిత దర్పణంలో సుమధురంగా గడుసుగా చూపించేరు రచయిత. అందమైన పెరటి తోటలో విహరింపజేస్తూ, నోరూరించేలా జిహ్వాచాపల్యాన్ని ఎగదోస్తూ కథను నడిపిన తీరు తీరే! అసామాన్యం!! అనితరసాధ్యం!!!

కొందరు చేసే పొరపాట్లు మరికొందరికి వరాలవుతాయిట. అలాంటిదే 'మిథునం' కథని తెలుగు పాఠకులకు అందించే అవకాశం 'రచన'కు లభించడం! బాపుగారు సంపూర్ణంగా 'దస్తూరీ తిలకం' దిద్దిన ఒకే ఒక్క కథ 'మిథునం'! పైగా 'రచన'లో వేద్దామనుకుంటున్నాం అనగానే బాపుగారు ముఖపత్ర వర్ణచిత్రాన్నీ, మరో రెండు రేఖాచిత్రాల్నీ అపురూపంగా చిత్రించి అందించడం మా మహద్భాగ్యమే!

1998 జన్మదిన సంచికలో పాతిక పేజీలున్న ఈ కథ మీద అనూహ్య స్పందన లభించింది (చూ॥ ఈ సంచికలోని 86-89 పేజీలు). ఆ కారణంగా మరోసారి కేవలం ఆ ఒక్క కథతోనే ఒక సంచిక(మే, 2000)ను వెలువరించాము. ఆ మీదట కథామహల్-2000 'రచన'లో ప్రచురింపబడినట్లుగా బాపుగారి దస్తూరీలోనే ప్రచురించడం జరిగింది. ఆ అభిమానపు వెల్లువ అప్రతిహతంగా కొనసాగింది – ఈనాటికీ కొనసాగుతోంది కూడానూ! కాలక్రమంలో రచయిత కథాసంపుటిలో కూడా వచ్చింది 'మిథునం' – కానీ, బహుశ, పేజీల సంఖ్య దృష్ట్యా టైపు చేయబడింది. ఇప్పటికీ తరచుగా 'రచన'లో ప్రచురింపబడిన 'మిథునం' కాపీలు మాత్రమే కావాలనే వారు తరచూ తారసపడుతూండడంతో, అందరికీ అందుబాటులో ఉంచాలన్న తాపత్రయంతో ఇప్పుడు **'ఒకే ఒక్క మిథునం'** పేరిట పుస్తక రూపంలో ప్రచురించడం జరిగింది. ఇందులో రచయిత శ్రీరమణగారి కథానుభవాలు, వసుంధరగారి కథావిశ్లేషణ, అమెరికాలో ఈ కథను ఎందరికో అందుబాటులోకి తెచ్చిన డా॥ జంపాల చౌదరిగారి హృదయస్పందనా ప్రత్యేకం!

ఈ పద్నాలుగేళ్లుగా 'మిథునం' కథ గురించిన ప్రస్తావన అనేకానేక సందర్భాలలో వినవస్తోంది. ఈ కథను శుభసందర్భాల్లో బంధుమిత్రులకు పంచిపెట్టడం ఒక ఆనవాయితీగా మారింది. గత రెండు దశాబ్దాలలో ఇంత విస్తృతంగా తెలుగువారు ఆదరించి అక్కున చేర్చుకున్న ఒకే ఒక్క కథ 'మిథునం' అనడం ఏ మాత్రం అతిశయోక్తి కాదు!

దాంపత్యపు జీవన సరళిని బహుముఖీనంగా చిత్రించిన ఒకే ఒక్క 'మిథునం' ఇప్పుడు మళ్లీ అందరికీ అందుబాటులోకి వచ్చింది – అచ్చంగా ఇదివరలో 'రచన'లో వచ్చిన తరహాలోనే!

మరోసారి 'ఒకే ఒక్క మిథునం' కథని ఆదరించి అక్కున చేర్చుకోవడం తెలుగు మిథునాల వంతు!

**228**

ఈ పత్రిక మీది! మీ అభిరుచుల మేరకు పత్రికను రూపొందించడం మా వంతు!! అభిమానించి ఆదరించడం మీ వంతు!!!

# ఉత్తరం రచన



వెంకట్రామయ్యగారు 'గుండమ్మ కథ' విజయానికి పేర్కొన్న కారణాలు అక్షరాలా నిజం! ముఖ్యంగా ఆయన వ్రాసినట్లుగా ఘంటసాల సంగీతం *(అలిగిన వేళనె చూడాలీ...; సన్నగ వీచే....)* ఎవరు మర్చిపోగలరు? పునర్నిర్మించాలన్న వారంతా పై విషయాలు గుర్తించి దుస్సాహసం చెయ్యరని ఆశిద్దాం!

– *డి.ఎస్. శంకర్ (వక్కలంక)*

మీ(మా) 'రచన'లు టైములోనే అందుతున్నాయి. ప్రతీ నెలా 'రచన' కోసం ఎదురు చూసేలా చేస్తుందీ ఇంటింటి పత్రిక. మీరు పెట్టిన 'ఇంటింటి పత్రిక' పేరు చాలా సబబుగా ఉంది. నా మిత్రులు ఒకరిద్దరికి ఈ మధ్య 'రచన' చందా వివరాలు ఇచ్చాను.

మీ పెద్ద కథలు చాలా బాగున్నాయి. ముఖ్యంగా 'అప్పికట్ల వారి వీధి'. నా చిన్నప్పుడు – నేను స్కూల్లో చదివే రోజుల్లో – మా ఇల్లు 'కాట్రావులపల్లి' (పెద్దాపురం తాలూకా) అనే ఊర్లో ఉండేది. అక్కడి నించి నేను పెద్దాపురం వెళ్లి చదువుకునేదాన్ని – మా తమ్ముళ్లు, మా పెదనాన్నగారబ్బాయి, మా మేనత్త కూతురులతో కలిసి. మా వీధి జమీందారుగారి దివాణం పక్కన – 'బ్రాహ్మణ వీధి'. అక్కడ ఆ రోజుల్లో ఒక పది ఇళ్లుండేవి (ఇప్పుడన్ని లేవు. అక్కడి వారందరూ ఎక్కడెక్కడికో వెళ్లిపోయారు. చాలామంది మరణించారు – మా నాయనమ్మ, మేనత్త, పెద్దనాన్న, పెద్దమ్మ – అందరూ పోయారు). ఆ ఇళ్లల్లో జనం జ్ఞాపకం వచ్చారు. నాకు అటువంటి కథొకటి రాయాలని ప్రేరణ వచ్చింది. కథలో వ్యక్తులు, వాళ్ల వ్యక్తిత్వాలు – దానికి తగినట్లుగా 'నిలువెత్తు' మూర్తుల్లా కనిపిస్తున్న ఆ బొమ్మలు.... ఎంత చక్కగా బావున్నాయో వర్ణనలు! మనుషులు నిజంగా నిలువెత్తునా కళ్ల ముందు కదిలాడారు. 'హ్యాట్సాఫ్!'. నిజంగా మాట్లాడ్తే ప్రతీ కథా 'రచన'లో ఒక ఆణిముత్యం, మాణిక్యం, నవరత్నాల్లో ఒక రత్నం అనిపిస్తుంటుంది. ఆ కథ రాసిన 'బాలి'గారికి కృతజ్ఞతలు! బొమ్మలు కూడా బాలిగారే వేశారా? *(అవునండి. – సం॥).*

మీరింకా అంత చక్కని ఒరవడితో అందమైన, భావుకమైన కథల్ని వేసి ఎక్కడికో ఆ రోజుల్లోకి వెళ్లిన అనుభూతిని కలిగిస్తున్నారు. యద్దనపూడి సులోచనారాణిగారి ('జ్యోతి'లో) నవల గురించి, ఒక కథ ఆ రోజుల్లోకి మమ్మల్ని తీసుకుని వెళ్లాయి. 1965లో నేనింకా డిగ్రీ చదువుతుండేదాన్ని. విజయనగరంలో తెలుగు ఒరవడి, పరవడి, ఉరవడి ఆనందిస్తున్న సమయమది. గురజాడవారి 'కన్యాశుల్కం' చదివి ఆనందించే వయసది. ఏమి తెలుగండీ అక్కడ! ఆ జ్ఞాపకాలన్నీ నా మనసులో పరిమళించాయి. ఇటువంటి రచనలు నిజంగా అపూర్వం!

వంగూరి చిట్టెన్‌రాజుగారి 'అమెరికాకమ్మ కబుర్లు' చాలా బావున్నాయి. హాస్యానికి పట్టం కడ్తున్నాయి. కడుపుబ్బ నవ్విస్తున్నాయి. ముఖ్యంగా ఆవిడ – ఆ క్వీన్ విక్టోరియా గారి టెంకి జెల్లలు.... ఏం చక్కని హాస్యమండి! వారికీ నా కృతజ్ఞతలు – అంత చక్కని రచనలు చేస్తున్నందుకు.

మీరు హిట్లర్ గురించి రాసిన సంపాదకీయం చాలా బాగుంది. ఒక ఎనిగ్మాటిక్ చరిత్ర గురించి ఎంత రాసినా, చదివినా ఇంకా అసంపూర్ణమనిపిస్తుంది. ఒకప్పుడు ఆ నియంతలు ఇప్పుడు చరిత్రగానే మిగిలిపోయారు. మీరు రాసిన తీరు, భాషాపటిమ వల్లనో ఏమో ఒక హిస్టారికల్ కేరెక్టర్ గురించి చదవాలనిపించడం.... నాకు చాలా ఆశ్చర్యంగా – నాకే అనిపిస్తోంది. నా దగ్గర మీన్ కుంఫ్ రాసిన 'హిట్లర్' నవల ఉంది. ఆ 'సెవెంత్ సీక్రెట్' నవల అన్ని బుక్‌స్టాల్స్ లోనూ దొరుకుతుందా? చదవాలని ఉంది. *(ప్రతి రైల్వే బుక్‌స్టాల్లో దొరుకుతుంది. – సం॥)*

1964–65 మధ్య – రచయిత ఎవరో గుర్తులేదు – 'పాన్‌షేత్ ప్రణయిని' అనే ఒక చక్కని కథ వచ్చింది. ఆ కథ ఇప్పుడు మళ్లీ దొరుకుతుందో లేదో! ఒక డామ్ కట్టినప్పటి సంగతి – కథ లీలగా జ్ఞాపకం ఉంది కానీ పూర్తిగా గుర్తుకు రావడంలేదు. *('అనగనగా ఒక మంచి కథ'గా ప్రచురించతలపెట్టిన కథల జాబితాలో ఆ కథ కూడా ఉంది. సం॥)*

బీనాదేవిగారి 'సమగ్ర రచనల' కోసం ఎదురు చూస్తున్నాను. *(ఈ సంచిక అందేలోపునే మీకు అందగలదు. – సం॥)*

– *పింగళి బాలాదేవి (భువనేశ్వర్)*

'కథాపీఠం' అర్హతతో ప్రచురించిన 'బిందువృత్తం' అన్న కథ నా మనసుని పూర్తిగా హరించింది. ఒక బరువైన సమస్యను, చేదునిజాన్నీ క్లుప్తంగా – నేర్పుగా అందించిన రచయిత ఎంతగానో అభినందనలకు అర్హుడు.

సెంటిమెంటు తేమ ఏమాత్రం గుండెలో మిగిలిపోయినా గుండెకు మంచిది కాదని ఎండబెట్టి యంత్రాలైపోతున్న యువతకు అద్దం పడుతోంది. చెరకు రసం అమ్మేవాడి బండి ప్రక్కనే పడి ఉన్న పిప్పి మేట్లలా మధ్యతరగతిలోని అధిక సంఖ్యాకులైన యువకులు రసహీనంగా ఉండడం బాధాకరం. జీవితావసరానికి సంపాదన కానీ సంపాదన కోసం జీవితం కారాదు. *'నా కొడుకు కార్లో అందరు చుట్టాలింటికీ, పెళ్లిళ్లకీ గర్వంగా వెళతాను'* అనే రాధ వంటి కలలుగనే తల్లులకు ఈ పరిమాణం అనివార్యం!

– *గిడుగు రాజేశ్వరరావు (ఢిల్లీ)*

'జ్యోతి' మాస పత్రిక సొగసులు, ఆ సౌరభాలు ప్రతీ నెలా 'పిల్లకోతి కిచకిచలు' శీర్షికన మీరు రాస్తున్నది, వేస్తున్న బొమ్మలు ఆనాటి సుగంధాలను గుర్తుతెచ్చి నా మనసుని ఉల్లాసభరితంగా ఉంచుతున్నాయి.

– *భమిడిపాటి జగన్నాథరావు (గ్వాలియర్)*

మా మేష్టారు శ్రీ ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రిగారి సంస్మరణ

సంచిక, 'రచన'(ఆగష్టు 2011)ని కనులకీ, మనసుకీ కమనీయమైన విందుగా, జీవితాంతం దాచుకోదగ్గంత రమణీయంగా మా అందరికీ ఆప్యాయతతో అందించిన మీకూ, ఈ పుణ్యమయ సారస్వత సేవలో మీకు సహకరించిన బంధుమిత్రులకీ, కార్యాలయ సిబ్బందికీ – అందరికీ నా హార్థిక కృతజ్ఞతాంజలి.

రామచంద్రాపురంలో, ఆ రోజులలో, మాది చాలా పెద్ద కుటుంబం. మా కుటుంబాలలో విద్యార్థులమైన మాకు చాలా మందికి హైస్కూల్‌లో శ్రీ శాస్త్రిగారు సంస్కృతం, తెలుగు పాఠాలు చెప్పేవారు. మా అన్నయ్య అన్నా, నేనన్నా మా మాష్టారుకి ప్రత్యేక వాత్సల్యం ఉండేది.

శ్రీ శాస్త్రిగారు కావలిలో 'జవహర్ భారతి'లో పనిచేసే కాలంలో, ప్రతి సంవత్సరం వేసవి సెలవులకి రామచంద్రాపురంలోని వారి ఇంటికి వచ్చేవారు. నేను అప్పుడు ఆ ఊళ్ళోనే బి.కామ్ చదివేవాడిని. మేష్టారు ఊరిలో ఉన్నంతకాలం నాకు పండగే. స్నానం, భోజనం తప్ప మిగిలిన సమయమంతా వారి ఇంటిలోనే గడిపేవాడిని. అమ్మగారు మంచి మంచి అల్పాహారాలు, తేనీరు ఎంతో రుచికరంగా చేసి, అంతకన్న ఎక్కువ ప్రేమతో మా మేష్టారితోపాటు నాకూ పెట్టేవారు.

'కాళిదాస కళామందిరం' వంటి గొప్ప గ్రంథాల్లో కొంత భాగమేనా వారు చెబుతూవుంటే, నేను రాసేవాడిని. అనన్య సామాన్యమైన సంభాషణా చాతుర్యంతో ఎంత దీర్ఘసమయాన్నైనా తృటికాలంలా అనిపింపచేసే నేర్పు మా మేష్టారి సొత్తు! ఒకసారి వారు చెప్పిన ఒక ముచ్చట ఇక్కడ ఉదహరిస్తాను.

వారికి జరిగిన ఒక సన్మాన సభకి వేంకటపార్వతీశ్వర కవులలో ఒకరైన శ్రీ ఓలేటి పార్వతీశంగారు అధ్యక్షత వహించారట! సభా విజ్ఞప్తి మేరకి మేష్టారు వారి 'దక్షారామం' కావ్యం నుంచి, వ్యాసులవారి కాశీ బహిష్కరణ ఘట్టాన్ని చదివి వినిపించారట. ఆ సందర్భంలో ఈ చిన్ని గొప్ప తేటగీతి వారి కమ్మని గొంతు నుంచి శ్రావ్యంగా ప్రవహించింది.

*'ఉన్న గంటమ్మునకు చేవ ఉడుగలేదు*
*ఈ శిరస్సున ధిషణ యిఱ్ఱింకలేదు*
*అంజలి ఘటింప అతడు ఫాలాక్షుడేని*
*తెగువ నన్న కమమ్ముగా ధిక్కరింప'*

ఈ పద్యం విన్నవెంటనే అధ్యక్ష స్థానం నుంచి, గభాల్న లేచి వచ్చి, శ్రీ ఓలేటివారు మా మేష్టార్ని గట్టిగా కౌగలించుకున్నారట! అలా వాటేసుకునే, సభాముఖంగా ఇలా అన్నారుట.

*"కవిగాడికి ఆ మాత్రం పొగరుండాలయ్యా...! తప్పు లేదు...."*

ఈ మాటలు నాకు చెబుతున్నప్పుడు మా మేష్టారి మొహంలోనూ, చెక్కిళ్ళ మీదా, కళ్ళల్లోనూ మెరిసిన చిరునవ్వుల కాంతివర్ణ వైవిధ్యం వర్ణించడానికి నాకు మాటలు చాలవు.

ఈ సుమధుర సందర్భంలో మా మేష్టార్ని ఇలా స్మరించుకుంటున్నాను.

*శ్లో॥ పత్రికాం రచనా నామ్నీం*
*దృష్ట్వా వః స్మారకాత్మికామ్ ।*
*స్మృత్వా వః దేవ! వాత్సల్యం*
*ఆర్ద్ర చిత్తోస్మిమయ్యహమ్ ॥*

ఇంక తరువాయి విషయం – శ్రీకాశీభొట్ల సత్యనారాయణ గారి 'ఆ వేళ – ఆ రాత్రి' కథ గురించి...

రచయిత వైయక్తిక ప్రతిభా వైశిష్ట్యం వలన కథావస్తువు పరిమితమైన కథాశిల్పపరిధిలోకి ఒదిగి తెలుగు కథానిక యొక్క గౌరవస్థాయిని ఇనుమడింపజేసింది. ఒక బరువైన సిద్ధాంత వ్యాసంగానో, లేక జనబాహుళ్యానికి ఆరోహించడానికి అవకాశం లేని క్లిష్ట కావ్య ఘట్టంగానో మలచడానికి అనువైన విషయ విస్తృతి, అర్థ ఓజస్సు కలిగిన మహాకావ్యవస్తువు యిది! కాశీభొట్ల వారి దీర్ఘ తపఃఫలంగానూ, పాఠకులమైన మావంటివారి ప్రాక్తన పుణ్య పరిపాకంగానూ ఆ అలౌకిక కావ్య వస్తువు లలిత కథా సరస్వతి రూపంలో, భావలావణ్యాన్ని, పద సౌకుమార్యాన్నీ తానై ఎంచుకుని అవతరించింది. లేకపోతే అటువంటి 'ఎపిక్ థీమ్' అంతటి 'లిరికల్ గ్రేస్' తో ఆవిర్భవించడం అసాధ్యం.

జంతుశాస్త్ర పరిశోధనల ప్రకారం ఎలుకలు పంతొమ్మిది రోజులకే సంతానాన్ని కంటాయిట. పిల్లులు అరవై మూడు రోజులకి పిల్లల్ని పెడతాయట. మానవులకైతే రెండు వందల అరవై ఏడు రోజుల వ్యవధికి సంతానం కలుగుతుంది. ఏనుగులు ఆరు వందల నలభై మూడు రోజులకి పిల్లల్ని ఈనుతాయి.

ఎలుక సంతానం లాంటి కథలు రోజురోజుకీ కోకొల్లలు. పిల్లి పిల్లల లాంటి కథలు కూడా ఇబ్బడి ముబ్బడిగానే వస్తాయి. మనుష్య సంతానం వంటి కథలైనా మరీ అరుదేమీ కాదు. కాని కరి సంతానం వంటి కథలు మాత్రం అరుదనే చెప్పాలి.

క్షీరసాగరం మాత్రమే ఒకే ఒక్క ఐరావతాన్ని కనగలిగింది. మరి ఏ తపస్సు చేసిందో తెలియరాదు. అలాగే కాశీభొట్లవారు ఎంతటి దీర్ఘ, గాఢ తపస్సు కొనసాగించారో నాకైతే ఏమీ తెలియదు కాని, ఒక అపురూపమైన అపరంజి బొమ్మ వంటి ఐరావతం గున్నని కని, మా వంటి వారందరికీ మరువలేని, మరువరాని కానుకని ఇచ్చారు.

ఇటువంటి రసరమ్యమైన కథల కోసం మొహం వాచిపోయిన నాకు ఈ కథ అమృతపానమై ఆత్మతృప్తి నిచ్చింది. రచయితకి ఈ శ్లోక రూపంలో నా కృతజ్ఞతాభివందనం తెలియచేసుకుంటున్నాను.

*శ్లో॥ దఘ్నుచ్ ప్రత్యయా ప్రేమయం*
*కథా జగ్ధ్వ గౌరవమ్ ।*
*ప్రీత్యా పే పీయ మనోకహం*
*కాశీభొట్ల కథా సుధామ్ ॥*

– వక్కలంక(అద్దంకి)వెంకట కృష్ణారావు (కాకినాడ)

❖

# పిల్లకోతి కిచకిచలు

నారికేళపాకంలాంటి కథలూ, గల్పికలూ, గేయాలూ, వ్యాసాలూ అందిస్తూనే హాస్య వ్యంగ్య రచనలకు పెద్దపీట వేసేవారు సంపాదకవర్గం వారు. అందులో పేరు లేకపోయినా అరుద్ర, భూషణ్, ఎమ్వీయల్ లాంటి ప్రముఖులు తలో చేయీ వేసేవారని ఆ రోజుల్లో వినికిడి.

ముఖ్యంగా తరచూ ప్రచురింపబడే సోమంచి యజ్ఞన్నశాస్త్రిగారి హాస్య వ్యంగ్య రచనలు ఇప్పటికీ నిత్యనూతనాలు!

పోగా, దాదాపు ప్రతీ సంచికలోనూ పెట్టుడు పేర్లతోను, అసలు రాసిన వారి పేరే లేకుండానూ చాలా ఐటమ్స్ వచ్చేవి. 'ఎవర్రాశార్రా బాబూ!' అని బుర్ర బద్దలు కొట్టుకునే వాళ్ళం. 'ఎవర్రాస్తే ఏంటి – బావున్నాయి కదా!' అని ఆనందించేవాళ్ళం. ఆ తర్వాతెప్పుడో తెలిసొచ్చింది – సంపాదకవర్గంలోని వాళ్ళే – ఎన్టీఆర్ సినిమాల్లో మారువేషాలేసినట్లు – ఇవన్నీ రాసేరని. 'ఔరా! వీళ్ళెంత మహా మాయగాళ్ళు' అనీ ఇష్టంగా ముచ్చట పడేవాళ్లం.

డిసెంబరు, 1963 సంచికలో –

## అతిశయోక్తులు

"ఒక్క నిమిషంలో వస్తాను"
"లక్షసార్లు చెప్పాను"
"శతకోటి నమస్కారాలు"
"మోహన్! నీకోసం ఒకనిమిషం ఒకయుగంలా గడుపుతున్నాను!"
"హృదయపూర్వక అభినందనలు"
"ఉత్తరం రాయటం ఆలస్యమైనందుకు చాలావిచారిస్తున్నాను"
"థ్యాంక్స్"
"మీ చరణదాసి"
"మీ జోక్ విని నవ్వలేక చచ్చాను."
"పాలవాడు వాట్టి నీళ్ళు పోశాడండీ ఇవాళ"
"బీచిలో నిశ్శబ్దంగా ప్రశాంతంగా వుంటుంది"
"మాయింట లక్షవత్తులనోము చేసుకుంటున్నాము"
"మొన్న కోటిలింగాల దర్శనం చేసుకొచ్చాము".

"అలనాటి 'జ్యోతి' లాంటి పత్రిక ఇప్పటిదాకా రాలేదు – రాబోదు" అన్నది మాత్రం అతిశయోక్తి కాదుగాక కాదు!

(అపురూప 'కృష్ణసంచిక' విశేషాలు వచ్చే సంచికలో)

## ఎవరి పత్రిక వారే —

ఎస్.వి.యల్

ఆమధ్య ఏదో అమెరికన్ మాగజైనులో చూశాను: "వోన్ యువర్ వోన్ కార్" అన్న ప్రకటన. అది చదవగానే "వోన్ యువర్ వోన్ పేపర్" అని మనదేశంలో పత్రికలన్నీ ప్రచారంచేస్తే నాలాటి పత్రికా పఠన వ్యసనంవున్న వాళ్ళంతా మహా సంతోషిస్తా రనిపించింది. అటు ఆ పత్రికల అమ్మకం కూడా పెరుగుతుంది. అలా అనడంలో నా స్వార్థం లేదని కాదు సుమండీ.

మా యింటి ఆవరణలో అంతా కలిసి మూడు నాలుగు కుటుంబాలు వుంటున్నాం. అందరికి వీధి ద్వారం ఒకటే. (అదే అన్ని అనర్థాలకీ కారణం). నేను ఆ యింటిలో ప్రవేశించక పూర్వం ఆ ప్రక్కింటి రామారావుగారు రోజూ పేపరు తెప్పించే వారట. నేను వచ్చాక ఆయన "ఎకానమీ డ్రైవ్" మొదలెట్టాడు. తత్ఫలితంగా నా పేపరే ఆ మూడు నాలుగు కుటుంబాలకీ దుదారా లేకుండా చేస్తోంది.

పేపరు కుర్రాడు యిలా "పేపరుసార్" అని కేక వేస్తాడో లేదో, యీ మూడు



కుటుంబాలలోని వాళ్ళు పరుగెత్తుతారు అందుకునేందుకి (నా పేపరు!) నిజంగా అదొక రన్నింగ్ రేసులావుంటుంది. పెరటిలో ముఖ ప్రక్షాళన చేసుకుంటున్న నేను



వచ్చేసరికి అప్పుడే పేపరు పరహస్తగతం! ఒకసారి నేనూ అలా పరుగెత్తాను. ఫలితం ద్వారానికి ఢీకొని తల బొప్పికట్టింది.



కాని పేపరు చిక్కలేదు. నేను నా స్వంత డబ్బుపెట్టి తెప్పించుకుంటున్న పేపరుమీద వీళ్లు ఎంత అధికారం చెలాయిస్తున్నారో చూడండి. వయస్సులో, అనుభవంలో వాళ్ళు పెద్దలు. గట్టిగా ఏమీ అనలేం. ఒకవేళ అంటే, వాళ్ళావిడ మా ఆవిడని నూతి దగ్గర సాధింపులు. "కాస్త పేపరు యివ్వడానికి అరిగిపోయాడు" అని. ఒక్కోసారి

# ఉత్తర రచన



'మిథునం' చూసి, చదివి ఒళ్ళు మండి వ్రాస్తున్నానీ ఉత్తరం. అలాంటి కథ అంత చక్కగా వ్రాసే అధికారం శ్రీ మల్లాది రామకృష్ణ శాస్త్రి గారికే ఉంది. మరొకరు అలా వ్రాస్తే నేనొప్పుకోను. వ్రాయకూడదు. ఇది నా శాసనం. ఇది బహిరంగపరచి నా శిష్యమౌఢ్యాన్ని అందరికీ తెలియ జేయవలెను. ఈ కథ చదువుతుంటే మల్లాది వారి ప్రక్కన యీ రచయితకూ ఒక చిన్న పీటయినా సరే వేయవలసిన అగత్యం కలుగుతుందేమోనని భయంగా ఉంది. ఇట్లు

**ఒక చదువుకొనని పామరుడు,**
***(రామమహల్, 18 పైక్రాఫ్ట్సు గార్డన్స్; మద్రాసు- 600 006.)***

నాలుగు కాలాల పాటు దాచుకోవలసిన మంచి కథ శ్రీరమణ గారి రచన 'మిథునం' - బాపుగారి అక్షర చిత్రాలంకరణతో ప్రచురించినందుకు మీకు నా అభినందనలు.

**కె. రామమోహనరాయ్ (గుంటూరు)**

శ్రీరమణగారి కథ 'మిథునం' ఒక కళా ఖండం. శిల్పం అనితర సాధ్యం. తెలుగు సాహితీ లోకంలో సత్యం శంకరమంచిగారు లేని లోటు శ్రీ రమణగారు తీరుస్తున్నారు.

**యల్లాప్రగడ (విశాఖపట్నం)**

ఫిబ్రవరి '98 రచన బాపూగారి "అర్ధనారీశ్వర" ముఖచిత్రంతో అందంగా మా ముంగిలిలోకొచ్చి మంగళ సూచకమయింది. "ఇంటిని చూసి ఇల్లాలిని చూడు" అనేది పాత మాట- "రచన' చూసి ఇంటివారిని చూడు" అనేది నేటి కొత్త మాట.

'కథాపీఠం' ప్రయోగంతో 'రచన' పట్ల అందరు సాహిత్యాభిమానుల దృష్టి గల వీలుంది. 'సాహితీ వైద్యం' శీర్షిక మాలాంటి యువకులకు కర దీపికవుతుంది. భూషణంగారు రాసిన కథ, గైడి మొపాసా కథ, మంజుశ్రీ కథ చాలా గొప్పగా ఉన్నాయి. అచలపతి కథలు, గవర్నమెంటాలిటీ కథలు, నెల నెలా వెన్నెలా ఎదురుచూడగల విధంగా ఉన్నాయి.

'హంసగీతం' రచన పాఠకులకు బహుమానం. మధురవాణి ఇంటర్వ్యూలు, ఎలనాగ పదాలు, ఇది అది కాదు! అన్నీ నచ్చే విధంగా ఉంది 'రచన' ఫిబ్రవరి '98 పత్రిక. అయితే, కొన్ని కథలు మాత్రం నిరాశ పరుస్తాయి. అవి యువ రచయితలవైనందున ప్రోత్సాహకంగా సర్దుకు పోవచ్చు. ఒకప్పుడు ఇంత రేటా అనిపించిన పత్రిక - ఇపుడు, ఎపుడెపు డొస్తుందా అని మాత్రమే అనిపిస్తుంది - అపుడప్పుడూ కొంత ఆలస్యం తప్ప.

**ఎన్. శ్రీనివాస నాయుడు (మదనపల్లి)**

చాలామంది పాఠకులు చెప్పినట్లుగానే కొత్త వారికి మీరిచ్చే చేయూత గొప్పది. రచయితనుగాక రచనలను ఎంచుకునే 'రచన' నిర్వహణ అద్భుతం. ఈ మాట రచనాభిమానులమైన మేము ప్రత్యేకంగా చెప్పవలసిందేమీ లేకపోయినా, అందరికీ తెలిసిన విషయమైనప్పటికీ రచనాభిమానాన్ని తెలియజేసుకోవడం పాఠకుల బాధ్యతగా భావించి వ్రాయడమైంది.

ఈ నెలలో (జన్మదిన ప్రత్యేక సంచిక) కథలన్నీ బాగున్నాయి ఎప్పటి లాగానే. ప్రత్యేకించి చెప్పాలంటే 'మిథునం' కథ చాలా చాలా బాగుంది. శ్రీరమణగారి విశేష సృష్టి 'మిథునం' కథ అంటే అతిశయోక్తి కాదు. కథాప్రహేళిక 'ఆత్మ తృప్తి' కథ కూడా సంతృప్తినిచ్చే కథ.

'రచన'లో ఉన్న మరో విశేషమేమిటంటే 'ఉత్తరాలు' కూడా సరికొత్త 'రచన'ల్లాగా ఉంటున్నాయి. ఇది సహ పాఠకుల గొప్పతనం. విమర్శలకు, పొగడ్తలకు బేధం లేకుండా ప్రచురించగలగడం - 'రచన' ఔదార్యం. 'సాహితీ వైద్యం'లో సలహాలు ప్రతి వాక్యం మళ్ళీ మళ్ళీ చదివింపజేస్తాయి. 'కథాపీఠం' శీర్షికలో ముందుగా కథలను క్లుప్తంగా పరిచయం చేసే వాక్యాలు ఒక్కోసారి కథలను మించి బాగున్నాయా అనిపిస్తాయి.

సంచికలు రావడం - సంచికకు మరో సంచిక రాకకు ఎక్కువ వ్యవధి ఉండటంతో సంచిక అందినదీ లేనిదీ గుర్తించడం కష్టంగా ఉంది. అయినప్పటికీ వేసవిలో వానజల్లులా, లేటయినా పుస్తకం చేతికందాక ఎన్నాళ్ళో ఎదురు చూసిన బాధను మర్చిపోతున్నాము.

**సి.రాజ్యలక్ష్మి (కాన్పూర్)**

బాపుగారి అద్భుతమైన ముఖచిత్రం (అదీ ఒక కథకు సంబంధించి నది) 'రచన' ప్రత్యేక సంచికకు ప్రత్యేక ఆకర్షణ. సాధారణంగా సినిమా వాళ్ళ ముఖాల్నే పత్రికల ముఖాన చూడ్డం అలవాటైన వాళ్ళకు 'రచన' ముఖచిత్రాలు ఆశ్చర్యాన్ని కలిగిస్తాయి.

ఎక్కువ పేజీలతో, కథలతో విశేషంగా వచ్చే 'రచన' కొంత ఆలస్యంగా రావటంలో కారణం వుంది కానీ సాహిత్య పత్రిక కనుక ప్రచురణకర్తకు భారం ఎక్కువవుతుంది కదండీ! అందుకని మంచి కథల్ని సేకరించినపుడు వాటన్నింటినీ ఒక్కసారిగా ప్రచురించేయాలనే ఉత్సాహాన్ని కొంత పక్కన బెట్టి... అన్ని సంచికలకూ సరిపడేలా నాణ్యమైన రచనల్ని..... దాచిపెడితే బావుంటుందేమో కొంచెం ఆలోచించండి. ప్రతి సంచికకూ తయారుగా నాణ్యమైన రచనలు దొరకటం అసాధ్యం లేదా కష్ట సాధ్యం కాబట్టి, 'రచన' అన్ని సంచికలూ అందంగా ఉండాలనే ఆశ కొద్దీ ఇలా అంటున్నాను.

ఇక ప్రకటనలు కావాలని పత్రికలో ప్రకటనలిస్తే సరిపోదను కుంటాను. సహృదయులై అవకాశం ఉన్న 'రచన' పాఠకుల్ని నేరుగానో, వ్యక్తిగత ఉత్తరాల ద్వారానో కొంత కదిలించండి. 'రచన' సదస్సుల ద్వారా చందాల్ని సేకరించే ప్రయత్నాన్ని నిరంతరం కొనసాగించే ప్రయత్నం చెయ్యండి. వాస్తవానికి సదస్సుల నిర్వహణ ఎంత ఖర్చు, శ్రమతో కూడు కున్నదో అందరికీ తెలియంది కాదు. అయినా అభిమానంతో పాఠకులు 'రచన', 'సాహితీ నేత్రం' (కడప) లాంటి సాహితీ విలువలున్న, విలువైన పత్రికల్ని ప్రోత్సహించాలి. నా వంతు ప్రయత్నం నేను చేసాను. 'రచన'లో మంచి వ్యాసాల కొరత ఇంతవరకూ తీరనే లేదు. గమనించగలరు.

**కె.ఎన్. బాలాజీ (పలమనేరు)**

అడిగిన వెంటనే మీరు నాకు 1996వ సంవత్సరపు రచనలన్నీ పంపించినందుకు ధన్యవాదాలు ఎలా తెలియ జేయాలో తెలియకుండా వుంది. లాటరీలో ఓ లక్ష రూపాయలు పొందినంత ఆనందం ఎలా వర్ణించగలను?

**శ్రీదేవి (గుంటూరు)**

మిథునం, బతుకు బండి (కథా పీఠం కథ). అర్థ నగ్నం, మహాయానం,

***మునక, ఓ రచయిత*** *బాధ, అచలపతి కథ, గవర్నమెంటాలిటి కథ,* నెలనెలా వెన్నెల, రేషన్ కార్డు, శేషన్ కార్డు బావున్నాయి. ఏనుపాదంగారూ.. *చివరి అంకం, పిచ్చుకల మీద...., పెరటి గుమ్మం, సంస్కార చంద్రోదయం* వగైరాలు బావుండలేదు. మున్ముందు కథల ఎంపికలో శ్రద్ధ వహిస్తారని ఆశిస్తాము. ఈ నెల పజిల్ excellentగా ఉంది. అభినందనలు!

**సీతాసత్య (కృష్ణదేవి పేట)**

'*రచన*' జన్మదిన ప్రత్యేక సంచిక సర్వాంగ సుందరంగా ఉంది.

కవర్ పేజీ మీద ప్రస్ఫుటితమైన భార్యా భర్తలలోని అర్ధనారీశ్వర తత్వం 'మిథునం' చదివిం తర్వాతగానీ బోధపళ్లేదు. కవరు మీద బొమ్మలో కథంతా కనపడితే, అసలు కథలో జీవితమంతా కనపడింది. బొమ్మలోని భర్త చేయి భార్య భాగంలోని తల్లో పువ్వు పెడుతున్నట్టుగా చూపించడం.... '*బాపు......రే*' అనిపించింది.

'*ప్రకటనలకోసం ప్రకటన*' ప్రభావం బాగానే ఉంటుందని ఆశిస్తాను.

'*అడదాని సాహసా*'న్ని ఆనాడే ఊహించిన రావిశాస్త్రి మనకంటే ఎంత ముందున్నాడో సూచిస్తోంది.

ఈ సంచిక చదివిం తర్వాత రెండు కారణాల వలన ఓ యాభయ్యేళ్ల క్రితమే పుట్టి ఉండాలన్పించింది. మొదటిది '*భారతి*' పాఠకుణ్ణయే అదృష్టం వుండేది. రెండోది ప్రస్తుతం 'మిథునం'లోని దంపతుల వయస్సు వచ్చేది. ఆయినా భూతకాలమూ, భవిష్యత్తూ అనుభవంలోకి తెస్తున్న '*రచన*' ఉండగా వేరే కోరికలుండరాదు. '*సత్సంగత్వమే నిస్సంగత్వము*' అన్పించింది. జీవిత మాధుర్యాన్ని కథల కద్ది అందిస్తున్నందుకు కృతజ్ఞతలు. **కాళీగోపాల్** గారి పేరడీ రొటీన్ నుంచి గొప్ప ఎస్కేప్. '*అర్ధ నగ్నం*' కథలో వసుంధరగారు సినీమా(యా) వ్యాపారాన్ని నగ్నంగా చూపించారు. గొప్ప కథలింకా వ్రాస్తానన్న కాలువ మల్లయ్యగారి హామీ హాయిగా అన్పించింది. '*పెరటి గుమ్మం*'లోని స్నేహమూ, '*అచలపతి కథ*'లోని ధన మోహమూ విస్మయపరిచాయి. '*ఆత్మతృప్తి*' కథలో తను ఎవరికైన ఉపయోగపడితే కానీ మనిషికి నిజమైన తృప్తి లేదన్న విషయం బట్టబయలైంది. ఇక మిగతా వుత్తరాలు ప్రచురించడానికి చోటిస్తూ --

**పిపాస (కాగజ్‌నగర్)**

జన్మదిన ప్రత్యేక సంచిక మరియు క్రిస్మస్, సంక్రాంతి శుభాకాంక్షలతో ఆకర్షణీయంగా మాముందు కొచ్చిన 'మిథునం'(రచన)- ముప్పయి రూపాయల బరువు (వెల)కు, ముప్ఫయిరెట్లు మించిపోయిందనే చెప్పాలి. అంత బాగుంది.

ముఖ్యంగా నేను- 'మిథునం' శ్రీరమణ గారి కథను- బాపు, దస్తూరీ తిలకంతో చూసి - చదివింతర్వాత నా కంటే ముందుగా ఈ కథపై కాంప్లిమెంట్స్ రాయకుండా వుంటే బాగుణ్ణనుకొని- నా కాంప్లిమెంట్ ముందుగా మీకందాలనే స్వార్థంతో ముందుగా రాస్తున్నాను. (కానీ బాగా ఆలశ్యమయిందనుకోండి).

ఆ '*చిత్ర*' '*లిపి*'ని చూసింతర్వాత ఆ '*కథ*'ను చదివింతర్వాత మనసంతా హాయితో నిండిపోయిందంటే నమ్మండి. ప్రచురించినందుకు ముందుగా మీకు, తదుపరి బాపూ, శ్రీరమణగార్లకు అభినందనలు.....

అడుగడుగునా చమత్కారాలు, సరస సల్లాపాలు, వ్యంగ్య ధోరణులు, కలహాలు, కలతలు, కలయికలూ, సహకారాలతో సంబరంగా సాగిన కథలో - '*దంపతుల*' (మిథునం) సందోహం గొప్ప అనుభూతుల్ని పంచింది. ఎన్నో జీవిత సత్యాల్ని, మార్గదర్శక సూత్రాల్ని వినిపించింది. ఒక '*తరం*' జీవిత(న)సారాన్ని అందించింది.

ఈ కథలో చరమ దశ ఆహ్లాదంగా సాగితే, బలివాడ కాంతారావుగారి కథ '*చివరి అంకం*'లో కృష్ణారావు చివరి దశ అంత బాధాకరంగా సాగింది. భిన్న తత్వాలకు సంబంధించిన పై రెండు కథలను ప్రారంభంగా ఒకటీ, ముగింపుగా ('*మునక*' వున్నప్పటికీ) ఒకటీ ప్రచురించటం అర్ధవంతంగా అనిపించింది. యిది యాదృచ్ఛికం కాదనీ, ఎడిటర్‌గారి అభిరుచి మేరకే అలా ప్రచురించారని నా నమ్మకం. మీరేమంటారు?

**దాసరి రామచంద్రరావు (డోల)**

'*రచన*' సంక్రాంతి సంచిక నాకు చేరింది. ప్రతి సంచిక యిలా ఒక ప్రత్యేక సంచికగా ఎలా తీసుకురాగలుగుతున్నారో- చాలా ఆశ్చర్యకరంగా ఉంది. ఏమైనా మీ పూనిక అభినందనీయం. 'సాహిత్య దీపమాలిక - భారతి రజతోత్సవ సంచిక' వ్యాసానికి మీరు చేసిన హంగులు మీ ఉత్తమాభిరుచికి నిదర్శనాలు. '*భారతి కి సాధువాదము!*' అన్న రాళ్లపల్లి వారి పద్యాలను నేనే రాసి పంపి వుండవలసింది. అయితే నా దగ్గర వున్న భా.ర.సంచికలో ఆ కాగితం చిరిగిపోయింది. నా యింగితమెరిగినట్టుగా మీరా పద్యాలను '*రచన*'లోకి పునరుద్ధరించడం - నాకు పరమానంద ప్రదమైన విషయం. ఇక ఆ సంచికలోని సంపాదకీయాన్ని పునర్ముద్రించడం ఎంతో సముచితంగా వుంది. నా వ్యాసానికి పరిపూర్ణమైన న్యాయం చేకూర్చినందుకు మిక్కిలి కృతజ్ఞుణ్ణి.

**మధురాంతకం రాజారాం (దామల్ చెరువు)**

నవరస భరితమైన '*రచన*' జన్మదిన ప్రత్యేక సంచిక తీరికగా చదివే భాగ్యం కలిగింది. '*మిథునం*' మధురంగా ఉంది.

**బి.విజయలక్ష్మి (హైదరాబాదు)**

అద్భుతమయిన ముఖ చిత్రంతో దర్శనమిచ్చిన '*రచన*' జన్మదిన సంచిక ఇంకా అద్భుతమయిన కథలతో అట్ట మీది దంపతులలాగే సర్వాంగ సుందరంగా వుంది. కథల గురించి, కవితల గురించి ప్రత్యేకంగా వ్రాయాలంటే మీరిచ్చిన కథల, కవితల పట్టిక మేము తిరిగి వ్రాయాలంతే. ముఖ్యంగా శ్రీరమణగారి '*మిథునం*'- అది కథ కాదు, అందమయిన కావ్యం. అటువంటి వార్ధక్యమే వరంగా వస్తే దంపతులందరూ వార్ధక్యాన్నే కోరుకుంటారేమో! ఆ అందానికి శ్రీబాపుగారు పట్టం కట్టిన తీరు అద్వితీయం.

ఇంక శ్రీ నాగేశ్వరరావుగారి '*రంగుటద్దాలు*' రంగులు చూపించేయి. అయితే ఇంత సంతోషంలోనూ శ్రీ యమ్.బి.ఎస్. ప్రసాద్‌గారి '*అచలపతి కథలు*' ముగింపుకి రావడం విచారం కలిగించింది. పాఠకుల అనుమతి లేకుండా అచలపతిని సింగపూర్ పంపించే అధికారం శ్రీ ప్రసాద్‌గారి

శ్రీరామ

మిథునం

శ్రీరమణ

జన్మదిన ప్రత్యేక సంచిక - ఫిబ్రవరి, 1998 - లో ప్రచురింపబడిన 'మిథునం' కథ మీద అప్పుడు తొలిసారిగా అందిన స్పందనలు ఇవి!

\- సంపాదకుడు

కెవరిచ్చేరు? అలాగే మధుర మధురంగా సాగిపోతున్న 'మధురవాణి ఇంటర్వ్యూలు' ముగించడం కూడా బాగాలేదు. అయినా మధురవాణి గారు ఇంటర్వ్యూ చెయ్యదగిన పెద్దలు ఇంకా చాలా మంది మిగిలి పోయారేమో! ఇంక 'రచన' ఆర్థిక సమస్యల గురించి ఆలోచిస్తే బాధ కలుగుతుంది. మధ్య తరగతి పాఠకులకి కాస్త ఎక్కువ రేటు పెట్టినా కొని చదవగల అవకాశం వుంటుంది కానీ, వ్యాపార సంబంధాలు తక్కువగా వుంటాయి. పెద్దలందరూ మావంటి పాఠకులను దృష్టిలో పెట్టుకునయినా 'రచన'కి సహాయపడవలసిందిగా ప్రార్థన.

**శ్రీ చంద్ర (హైదరాబాదు)**

నమస్కారములు. 'రచన' ఆవిష్కరింపబడినప్పట్నించీ పాఠకులుగా, చందాదార్లుగా ఉంటూ వచ్చిన వారిలో నేనొకణ్ణి. దూరాభారమైనా, ఏ నెలకా నెల 'రచన' గతి తప్పకుండా నాకు అందజేయగలుగుతున్న మీ సమర్థతను శ్లాఘించకుండా ఉండలేను. అయితే ఒక చిన్న విషయం. పజిల్సు, కథా ప్రహేళిక లాంటి పోటీ శీర్షికల గడువు మీ పత్రిక అమెరికా చేరేసరికల్లా దాటిపోవడమో, అందిన ఉత్తర క్షణంలోనే పూర్తిచేసి పంపించినా పోస్టులో హైదరాబాదు చేరే అవకాశం మృగ్యం కావడమో తప్పనిరిగా సంభవిస్తున్నాయి. ఉదాహరణకు ఫిబ్రవరి నెల 'రచన' నాకు 6-7 తేదీల్లో చేరింది. కథా ప్రహేళిక - 61 ఎంట్రీల గడువు మాత్రం ఫిబ్రవరి 10లోగా మీకు చేరాలని ఇచ్చారు. అలాంటప్పుడు నా బోటి వాళ్ళకి ఇందులో పాల్గొనే అవకాశం సుతరామూ లేదనే తెలుస్తోంది కదా?

విదేశాల్లో ఉన్న పాఠకుల దగ్గర దూరాభారానికయ్యే అధిక వ్యయానికి గుర్తింపుగా ఎక్కువ రేటున (న్యాయంగానే) చందా వసూలు చేస్తున్నారు కదా! ఆ నాణేనికి బొరుసుగా విదేశాల్లోని 'రచన' అభిమానులకు పోటీల గడువు తేదీ ఇంకో 3-4 వారాలైనా పొడిగించి ఇచ్చినట్టయితే మా వంటి వాళ్ళని కూడా 'రచన' ప్రథమ శ్రేణి పాఠకుల్లో చేర్చుకుని న్యాయం చేకూర్చినవారవుతారు. అలాగే, ఫ్యాక్స్ (Fax) సౌకర్యం కనక 'రచన'కి ఏర్పరచడం సాధ్యపడినట్లయితే ప్రవాసాంధ్రుల తరపు నుంచి Two-way traffic ఇంకా పెరగగలదు. ఇందులో సాధక బాధకలుంటాయని నేను ఎరక్కపోలేదు, అయినా హైదరాబాద్‌లో వీధి వీధికి ఫ్యాక్స్ (Fax) కార్యాలయాలు వెలుస్తున్నాయి గనక మరీ అంత కష్టం కాదేమోనన కుంటున్నాను.

ఈ సూచనలను సానుభూతితో పరిశీలించగలరని ఆశిస్తున్నాను.

**కొచ్చెర్లకోట బాపారావు. (లాస్‌ఏంజిలిస్ - అమెరికా)**

*(మీ సూచనలు ఆచరణ యోగ్యాలే! విదేశాల్లో ఉన్న పాఠకులు తమకు సంచిక అందిన ఐదారు వారాలలోగా పోటీలకు సంబంధించినవి పంపితే వాటిని తప్పక పరిగణనలోకి తీసుకోవడానికి వీలుంటుంది. ఇదివరలో కొందరు పోటీల్లో విజేతలుగా కూడా ఎంపికయ్యారు గదా! మీకు తెలిసిన అక్కడివారికి 'రచన'ను పరిచయం చేసి చందాదారులుగా చేర్పించండి. అక్కడి యాంత్రిక జీవితంలో సమయం ఖరీదైనదే అయినా మీ వీలుని బట్టి ప్రయత్నించండి. ఇదే విన్నపం విదేశీ పాఠకులందరికీ వర్తిస్తుందని గమనిక. --సం॥ )*

ఫిబ్రవరి 'రచన' ముఖ చిత్రం చక్కగా ఉంది. చిత్రకారుడు బాపుగారు అభినందనీయులు. శ్రీరమణగారి 'మిథునం' (జంట) బామ్మగారు, తాతగార్ల జంట చూడముచ్చటగా ఉంది. వారిద్దరి మాటలు, చేష్టలు ఎంతో సహజంగా ఎంతో బావున్నాయి. చాలా సహజంగా చక్కగా ఉంది ఈ కథ. వారి అమాయకత్వంలో గడుసుదనం, గడుసుతనంలో అమాయకత్వం మిళితమై చదువుతుంటే ఎంతో హాయి అన్పించింది. ఎంతో సహజంగా ఉన్న రచనని సహజమైన చేవ్రాతతోనే అచ్చు వేసారు. బావుంది.

ఎంతోమంది ఆడవాళ్ళు పునిస్త్రీ చావునే కోరుకొంటారు. కాని బుచ్చిలక్ష్మి బామ్మగారు తన భర్త ముందుగానే పోవాలి అని కోరుకోడం ఎంతో వింత అనిపించినా ఆమె చెప్పిన కారణాలు చదివాక భర్త మీద ఎంత ప్రేమో అనిపించింది. నిష్కల్మషమైన వీరి జంట కథ ఎంతో బావుంది. 'రచన' స్థాయికి తగ్గ కథ.

**అల్లంరాజు లక్ష్మి (ముంబాయి)**

'మిథునం' కథ 'నభూతో నభవిష్యతి'. శ్రీరమణ కథకు, బాపు 'దస్తూరీ తిలకం' సువర్ణానికి అబ్బిన సుగంధం. అక్కినేని ఆలోచనామృతం 'రచన'లో 'జీవనది' అయితే బాగుం డును.

**మారెళ్ళ మల్లికార్జునరావు (విశాఖ)**

ఆంధ్రుల పత్రిక, అంతర్జాతీయ పత్రిక, ఇంటింటి పత్రిక, సాహిత్య మాసపత్రిక, సాహితీ వేదిక, 'రచన' తెలుగు మాసపత్రిక, పాఠక రసజ్ఞులకు ఎట్టకేలకు, ఫిబ్రవరి'98 సంచికగా, చేరిందీ రోజు. (6.1.98). ఈ దినం, మాకు, సాహిత్యాన్ని, సకల ఆనందాలతో పంచుకునే దివ్య దినం. ఆ రోజుల్లో, అంటే పూర్వంలో, పాఠకలోకానికి, సాహిత్య రసరమ్యతను అన్ని విధాలుగా అందించిన, 'భారతి' మాసపత్రికను, మరిపించే విధంగా భాసించడానికి, ఉదయించిన మాసపత్రిక ఈ 'రచన' మాసపత్రిక అని ఆనందాన్ని పంచుకొనే ఈ మాసపత్రిక 'రచన', నెల తర్వాత నెల, అలశ్యంగా ఉషోదయాన్ని చూపించటం, అదీకాక, నెలకోరకమైన 'వెల'తో విలసిల్లటం, మరవలేకపోయినా, ఈ 'రచన' మాసపత్రికంటే మాకు అమితమైన ఇష్టం. ఉదాహరణగా సెప్టెంబర్ '97 'రచన' సంచిక (రూ. 15/-లు, సంపుటి-3, సంచిక-8 (57)గాను, నవంబర్'97 'రచన' సంచిక, (రూ.20/-లు, సంపుటి-3, సంచి-10.11 (58, 59)గాను, ఫిబ్రవరి'98 సంచిక (రూ. 30/-లు, సంపుటి-3, సంచిక-1, 2(60, 61)గాను, వెలువడినది. (మరి డిసెంబర్'97 సంచిక ??) ఈ విధంగా, రెండేసి నెలలకోసారి ఉదయిస్తూంటే, ఎంతో ఇష్టంగా వున్న రసజ్ఞులైన పాఠకుల పరిస్థితిని, గమనించవలసినదిగా మనవి. ఎంతో ఉజ్వలమైన పత్రికగా, 'రచన' అందరిని, ఆకట్టుకుంటున్న సమయంలో, నిరుత్సాహ పర్చరని విశ్వాసం. జన్మదిన ప్రత్యేక సంచిక ఫిబ్రవరి '98, ఆద్యంతము చదివాను. కవితలకు, 'రచన' లో మీరు ఇస్తున్న స్థానానికి కృతజ్ఞతలు. శ్రీ భగవాన్ కార్టూన్లు, చాలా ఆహ్లాదాన్ని, ఆనందాన్ని కలిగిస్తున్నవి. అభినందలు. 'రచన' మాసపత్రికను క్రమం తప్పకుండా వెలువరించి, రసజ్ఞులైన సాహితీ పిపాసులకు ఆనందం చేకూర్చవలసిందిగా సంపాదక వర్గానికి, వినమ్రతతో మనవి చేస్తున్న.....

**కొప్పర్తి రామారావు, (మొగల్తూరు)**

*(ఈ ఒడిదుడుకులన్నీ ఆర్థిక వత్తిడుల కారణంగానే! ఆ మధ్య ఓ పాఠకుడు రాశారు- ఎప్పుడూ ఇదే కారణం చెప్తున్నారేమిటని? ఉన్న విషయం అదే అయినప్పుడు చర్విత చరణం తప్పదు. ఈ రకంగా 'ఒక్క మాట' మీదే నిలబడగలుగుతున్నాం. ఇన్ని ఇబ్బందుల్లోనూ సహనంతో సహకరిస్తున్న సహ రచయితల సహకారం; పాఠకుల, చందాదారుల అభిమానం 'రచన'కు ఎనలేని బలాన్నిస్తున్నాయి. 'రచన' ఆర్థిక పరిస్థితిని మెరుగు పరిచేందుకు అమెరికా నుంచి ఓ పాఠకురాలు ఐదేళ్ళ చందాను, ఇక్కడి పాఠకులిద్దరు*

*జీవిత చందాను, మరి కొందరు 100 సంచికలకు చందాను పంపి తమ ఔదార్యాన్ని చూపించారు. వారందరికీ కృతజ్ఞతాభివందనాలు. రచనాభిమానుల నుంచి మా అంచనాలకు మించిన సహకారం, సహనం లభిస్తున్నందుకు కించిత్ గర్వంగానూ ఉంది.* *-- సం॥)*

జన్మదిన సంచిక 'సాహితీ వైద్యం'లో "ఏడు కోట్ల తెలుగువారిలో పది వేల మంది ఒక సంఘంగా ఏర్పడి మంచి పత్రికలను పోషించలేకపోతున్నారు. వెయ్యి మంది ఒకటై ఒక మంచి పుస్తకాన్ని కొనలేకపోతున్నారు" అని రాశారు. మీరు వెలిబుచ్చిన అవేదన సమంజసంగా ఉంది. అయితే ఏడు కోట్ల జనాభాని విశ్లేషించితే కొన్ని నగ్న సత్యాలు బయటపడ్తాయి.

ఈ ఏడు కోట్లలో చదువుకున్నవారు ఎంతమంది? సంతకం పెట్టడం వచ్చినవారిని కలుపుకొని 30శాతం. ఈ 30 శాతంలో పుస్తకాలపై, పత్రికలపై ఆసక్తి ఉన్నవాళ్ళలో ఎంతమంది మధ్య తరగతి కుటుంబీకులు? వీళ్ళు 15 శాతం. ఈనాటి కరువు రోజుల్లో కొని చదివేవారి సంఖ్య 20 శాతం. మిగతా వారు అందరూ చదువుతారు. ఆసక్తి బోలెడు ఉంది. అయితే అద్దెకు తెచ్చుకుని, లైబ్రరీలకు వెళ్లి చదువుకుంటారు. అనేక పత్రికలు మార్కెట్‌లో ఉంటే, నెల నెలా కొత్త పుస్తకాలు వస్తూ వుంటే ఈ 20 శాతం అయినా ఎన్నని కొంటారు? పైగా తెలుగు పత్రికలు, పుస్తకాలు తెలుగువారికే పరిమితం. ఈ నెలలో ఇంగ్లీష్ పత్రిక కొంటే పై నెలలో తెలుగు కొంటారు.

అందువల్ల మంచి పత్రికలకి, పుస్తకాలకి ఆదరణ లేక కాదు, స్తోమత లేక. ఇకపోతే ఎన్నో ఖర్చులు పెడ్తూ ఉంటారు. సినిమాలకి, సిగరెట్లకి వగైరా... ఇలాంటివి తగ్గించుకోవచ్చు కదా వీటి కోసం అని అనవచ్చు. కాని అవి పుర్రెతో పుట్టిన బుద్ధులు.

నిజం చెప్పాలంటే తెలుగులో పత్రిక నడపటం, పుస్తకం అచ్చు వేయటం కత్తి మీద సాములాంటిది. కేవలం ఈ 20 శాతాన్ని నమ్ముకుంటే నడవవు. 'భారతి' లాంటి అతి ఉత్తమమైన పత్రికే మూతపడ్డది. ఇకపోతే ప్రకటనలు - ఇండస్ట్రియలిస్టులు- కొందరు సహృదయులైన ధనవంతులు తోడ్పాడాల్సిందే తప్ప, కేవలం తెలుగువారి చందాలపైన పత్రిక నడపడం చాలా కష్టం.

**కె. రామారావు (హైదరాబాద్)**

జన్మదిన సంచిక మా, మీ (మనండీ/బాబూ) అయ్యబాబోయ్ చెప్పలేనండీ. ప్రత్యేక సంచిక కాదండీ అది ప్రశస్థ సంచిక, అమోఘ సంచిక. ఒక్క మాటలో చెప్పాలంటే ఆటంబాంబులాంటి ఆణిముత్యమండి. ఇంకా చెప్పాలంటే ఈ సంచికలో ఒక్కొక్క రచన ఒక్కొక్క ఆణిముత్యం. ముత్యాలసరంగా కూర్చే నా అభిప్రాయ సరళీ సూత్రం మెరుగు తగ్గినా పూలతో కూర్చిన సూత్రానికి వచ్చే పరిమళం రాక మానదంటా. మీరేమంటారు? అన్ని కథలూ అనన్య సామాన్యాలు. కథా ప్రహేళికలు హృదయ ప్రకంపనాలు. 'రేషన్ కార్డు - శేషన్ కార్డు' నా అనుభవానికి ప్రతీక. అన్నిటిలోకి ఆహ్లాదంగా, యద ఝల్లనలా, మది ముప్పిరిగొనేలా, మందహాసంతో హంసధ్వనిలా, మలయ మారుతంలా మరులు గొల్పిస మహా రసాస్వాదన మాణిక్యాలకే మాణిక్యం 'మిథునం'- అది కథ కాదు, కావ్య రసగుళిక. కాదు కాదది రచన మా మనోభావ ప్రకంపన. ఎంతని నే వర్ణింతు 'రచన' పాఠకుల భాగ్యం. ఈ ఒక్క 'మిథునం' చాలు మిథునాల మనోహర మధురోహలకు. నా గత వైవాహిక మనోహర భావాల రసమయ కావ్యంలా నాకనిపించింది. నాకే కాదేమో, ప్రతీ పాఠకురాలికీ (పాఠకుడికీ) తమ 'మిథునం'లో తలపుల తటిల్లతలు తటిల్లుమనక మానవు. నాకైతే, చదివిన దగ్గర నుండీ రాత్రి పగలూ 'మిథునం'లోని సంఘటనలే కళ్లెదుట రంగుల చిత్రాలై కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. నమ్మరు గదూ మీరు. ఇది అసత్యం కాదండీ. శ్రీరమణగారి రచనా శైలే అంత మహోన్నత మైంది. 'మిథునం' మా కళ్లెదుట అందమైన మనోహర రంగుల దృశ్య కావ్యమండి. అడుగడుక్కీ అరటి కాయ ఆవకూర, కొబ్బరి పచ్చడిల రుచి నాలుకకు తగులుతూ వుంటే ఆహా ఏమి ఆ దంపతుల మహా భాగ్యం అనిపించక మానదు. అంత రుచికరంగా వండి వడ్డించిన బుచ్చి అమ్మగారి అదృష్టానికి, అంతటి షడ్రసోపేతమైన భోజనం చవిచూచి స్వర్గ ద్వారాలు దర్శించి, శంఖు చక్ర తిరునామాలు దర్శించిన (కవి అతిశయోక్తే నేమో) అప్పాదాసుగారి ఆనంద పారవశ్యానికి, వారి అన్యోన్య దాంపత్య ఝరీ ప్రవంతికి మాకు చాల ఆనందంగా ఉంది.

శ్రీరమణగారూ! మీ కలం నుండి ఇంకా ఎన్నో, ఎన్నెన్నో, మరెన్నో మనోహర స్రవంతులు జాలువారాలని, మా కందించాలని (రచనా స్రవంతులు) నా కోరిక. హేట్స్ ఆఫ్! సుతిమెత్తని సరళీ స్వరాలలాంటి రస గుళికలు మాకు అందించి మమ్ము ఆనందోహలలో ముంచెత్తిన శ్రీ రమణగారూ మరోమారు, ఇంకోమారు, ఎన్నోమార్లు, మరెన్నోమార్లు "హేట్స్ ఆఫ్ టు యు".

ఇంతటి మనోహర రచనల 'రచన' చదివిన తరువాత ఆనందం పట్టలేక అంత సంతోషం ఈ చిన్ని గుండెలో దాచుకోలేక నా స్నేహితురాళ్లతో గంటల తరబడి టెలిఫోన్లో మాట్లాడి అందరం ఒకరికొకరం ఆనందం పంచుకొని 'రచన'కు జేజేలు చెప్తూ టెలిఫోన్ వాళ్లకి రాజ పోషకులమయ్యేము సుమండీ.

**టి.వి. అన్నపూర్ణ (భువనేశ్వర్)**

*సీ॥ గణ సమూహము - చేతి గాజులై గలగలా*
*రవళించి పదములై అవతరిల్ల,*
*ధ్వన్యావృతంబయిన భావోరు కుచములు*
*చేల ప్రగూఢమై చెన్ను మీర*
*యమకపు మంజీర లమల పాదములందు*
*చిరు నవ్వడుల తోటి చిందులేయ,*
*జఘనమ్ము పైనూగు జడగంటల సరణి*
*అంత్య ప్రాసల నడకతో అందమొప్ప,*
*యతి ప్రాసలను కళ్ళు చతురమ్ముగా వేసి*
*భావామృతము పోసి పాఠకులను*

*నవ్య భావ ప్రకంపనా కావ్య జలధి*
*భంగ డోలల తేలింప వచ్చి నిల్చె*
*కావ్య పుత్రిక...! సౌందర్య భవ్య పత్రిక..!*
*పాఠకోత్తములార.... సుప్రజ్ఞులార....!!*
*పుటపటమ్ములు విప్పుడీ పటుతరమ్ము.*

**- అద్దంకి శ్రీనివాస్ (విశాఖ)**

**మీ ఊళ్లో 'రచన' దొరకడం లేదా?**
**తరణోపాయం? చందాదారులుగా చేరడమే!**

# ఆకాశవాణిలో నా అనుభవాలు

*(సెప్టెంబరు సంచిక తరువాయి)*

ప్రముఖులతోనూ, ప్రసిద్ధులతోనూ, పలుకుబడిగలవారితోనూ, పలువిధాల ఉన్నత స్థానాల్లో ఉన్నవారితోనూ పరిచయాలు కలగజేసుకోవటం ఒక కళ! ఆ పరిచయాలు పరిపరివిధాల పెంచుకోవటం, ఆ పరిచయాల ఫలితంగానే ఏదో ఒక విధంగా, వీలుచిక్కినంత మేర లాభాలు పొందటం మరీ పెద్ద కళ! ఇలాంటివన్నీ సామాన్యులకి సాధ్యమయ్యే కళలు కావు. ఎంతో లౌక్యం, మరెంతో మాటకారితనం, ముఖస్తుతులు, నయగారాలు, నంగిమాటలు, పరిస్థితిని బట్టి పాదాభివందనాలకు కూడా వెనకాడని తెగింపూ – ఇలాంటి అర్హతలన్నీ వుంటేగాని ఈ కళలు పరిపక్వం కావు!

ఇటువంటి అర్హతలూ, ఈ విధమైన కళలూ నాకు ఏనాడూ అబ్బలేదు. అంతేకాదు. ఈ అర్హతలేవీ లేకుండానే, నేనేమీ ప్రయత్నించకుండానే నా జీవితంలో వేర్వేరు దశల్లో వేర్వేరు సందర్భాల్లో నాకు తారసపడిన ఎందరెందరో ప్రముఖుల, ప్రసిద్ధుల పరిచయాలు కూడా నా అశ్రద్ధ వల్లా, అలసత్వం వల్లా, అహం వల్లా, నేను నిలబెట్టుకోలేకపోయాను. ఆ పరిచయాలను నా స్వప్రయోజనాలకు ఏనాడూ వినియోగించుకోలేదు.

అన్నపూర్ణా పిక్చర్స్ అధినేత, ప్రసిద్ధ సినీ నిర్మాత దుక్కిపాటి మధుసూదనరావుగారితో నా పరిచయం అనుకోకుండా జరిగింది. ఈ పరిచయం కలగటానికి కారకులైనవారు శారదా శ్రీనివాసన్‌గారు. బహుశా 1974లో కావచ్చు – ఆకాశవాణి ఆవరణలోనో, స్టూడియోలోనో శారదగారు నాకెదురైనప్పుడు– "అన్నపూర్ణావారి కొత్త సినిమా (బంగారు కలలు)లో వహీదా రెహమాన్‌కి నేను డబ్బింగ్ చెబుతున్నాను... ఆ సినిమాలో వహీదా పాత్రకి సంబంధించిన స్క్రిప్ట్ వర్క్ కొద్దిగా మిగిలిపోయిందట... మధుసూదనరావుగారు రైటర్ కోసం వెదుకుతున్నారు.... నేను మీ పేరు చెప్పాను...ఒకసారి వెళ్ళి ఆయన్ని కలవండి...." అంటూ మధుసూదనరావుగారి టెలిఫోన్ నంబర్ కూడా నా కిచ్చారు.

ఆ రోజున శారదా శ్రీనివాసన్‌గారు వాడిన మాటలు అచ్చంగా ఇవే కాకపోవచ్చుగాని, ఆవిడ చెప్పిన విషయం మాత్రం ఇదే. ఆమె చెప్పిన ప్రకారమే మధుసూదనరావుగారికి ఫోన్ చేశాను. ఫలానా రోజున ఫలానా టైమ్‌కి సారథీ స్టూడియోకి రాగలరా అని అడిగారాయన. అలాగే వస్తానని, ఆ రోజున వెళ్ళి కలిశాను.

దుక్కిపాటి మధుసూదనరావుగారిని అంతకుముందు మూడు నాలుగుమార్లు చూశానుగాని, ఆయనతో నాకు పరిచయం లేదు. అంత పెద్ద నిర్మాత... ఏమంటాడో, ఎలా మాట్లాడతాడోనని ఆయన్ని కలవడానికి వెళ్ళేముందు కాస్త భయపడ్డానుగాని, పరిచయం కలిగిన మొదటి రోజునే ఎంతో సౌమ్యంగా, సాదరంగా మాట్లాడారాయన. ఇంతకీ విషయం ఏమిటంటే – *'బంగారు కలలు'* షూటింగ్ చివరి దశలో వుండగానే అన్నపూర్ణావారి ఆస్థాన దర్శకుడు ఆదుర్తి సుబ్బారావుగారు చనిపోయారు. షూటింగ్ తర్వాత జరగాల్సిన రీరికార్డింగ్, డబ్బింగ్ వంటి పనులన్నీ మధుసూదనరావుగారు స్వయంగా నిర్వహించుకుంటున్నారు. వహీదా రెహ్మాన్‌ది హీరో (నాగేశ్వరరావు) చెల్లెలి పాత్ర. (సినిమా ప్రారంభానికి ముందు వహీదా హీరోయిన్ అనీ, లక్ష్మి హీరో చెల్లెలనీ అనుకున్నారు. కొన్ని కారణాల వల్ల లక్ష్మిని హీరోయిన్ చేసి, వహీదా చేత చెల్లెలి పాత్ర చేయించారు). జీవితం గురించి రంగుల కలలు కంటూ, ఆ కలలు పండించుకోవడం కోసం ఒక మోసగాడి మాటలు నమ్మి, అతడి వల్ల వంచితురాలై, అయినవారందరికీ దూరమై, రహస్య జీవనం గడపాల్సిన దుస్థితి ఏర్పడుతుంది హీరో చెల్లెలికి. చాలాకాలం తర్వాత ఆమెనాస్థితిలో చూసి అసహ్యించుకున్న అన్నకి – తానెందుకలా మారవలసివచ్చిందో వివరిస్తుంది.

ఈ కథంతా చెప్పి, నన్నెందుకు పిలిపించారో, నేను చెయ్యాల్సిన పనేమిటో వివరించారు మధుసూదనరావుగారు. తన తప్పు ఏమీ లేకుండానే తన కథ అనుకోని విధంగా ఎన్ని మలుపులు తిరిగిందో హీరో చెల్లెలు వివరించే అయిదారు సీన్లు ఫ్లాష్‌బ్యాక్ పద్ధతిలో చిత్రీకరించారు. నేపథ్యంలో ఆమె కంఠం వినిపిస్తుండగా తెరమీద ఆ దృశ్యాలు కనిపిస్తాయి.

వి. వెంకట్రామయ్య

సినిమా నిర్మాణంలో వుండగానే, రచయితకీ నిర్మాతకీ ఏవో విభేదాలు వచ్చినట్టున్నాయి. (ఆ రచయిత ఎవరో నా కిప్పుడు గుర్తులేదు). ఎందువల్లనోగాని, ఆ అయిదారు సీన్ల తాలూకు నేపథ్య కథనం రచయిత తన స్క్రిప్టులో రాయలేదు. అది తర్వాత చూసుకుందాం లెమ్మని ముందు షూటింగ్ జరిపించేశారు. ఫ్లాష్ బ్యాక్‌లో వహీదా (శారదా శ్రీనివాసన్ స్వరంలో) వినిపించే కథంతా ఇప్పుడు కాగితాల మీదికెక్కాలి.

'ఇది చిన్న ఎసైన్‌మెంట్ గనక ఫీల్డ్‌లో వున్న రచయితలెవర్నీ అడగలేం... వహీదాకి శారదా శ్రీనివాసన్‌గారి చేత డబ్బింగ్ చెప్పిస్తున్నాం... మీ రేడియోకి రాసే రచయితలెవరైనా, ఈ పని చెయ్యగల వాళ్ళెవరైనా వున్నారా అని అడిగితే, ఆవిడ మీ పేరు చెప్పారు.... మీ గురించి నాకు తెలీదు... మీరు రాసినవేమీ నేను చదవలేదు.. .రేడియోకి మీరు రాసిన నాటకాలవీ కూడా నేను వినలేదు...మీరీ వర్క్ చెయ్యగలరా...!?' అని నిర్మొహమాటంగా అడిగారు మధుసూదనరావుగారు.

తెలుగునాట వున్న ప్రధాన పత్రికలన్నిటిలోనూ అప్పటికే నా కథలు అచ్చయినాయి. రచయితగా, ముఖ్యంగా కథారచయితగా, నా కప్పటికే అంతో ఇంతో మంచి పేరే వుంది.... ఇక రేడియోలో అప్పటికే చాలా నాటికలు రాశాను... ఇతర రకాల రచనలూ చేశాను. న్యూస్ రీడర్‌గా, వ్యాఖ్యాతగా, కార్మికుల కార్యక్రమంలో రాంబాబుగా నా కప్పటికే బాగా పేరుండేది....అలాంటి నన్ను పట్టుకుని – 'మీ గురించి నాకేమీ తెలీదు....' అన్నందుకు నాకు కాస్త బాధ కలిగింది గాని తమాయించుకుని – 'నేను రాస్తాను సార్...' అన్నాను.

మధుసూదనరావుగారు మరోసారి నాకు ఆ సినిమా కథ క్లుప్తంగానూ, వహీదా పాత్రకి సంబంధించిన కథ వివరంగానూ చెప్పారు. స్టూడియోలోకి తీసుకెళ్ళి, వహీదా ఫ్లాష్‌బ్యాక్ సీన్లన్నీ చూపించారు. నేను రాయాల్సిన స్క్రిప్ట్ ఏ సీన్లో ఏ విధంగా వుండాలో, ఎంత నిడివికి సరిపడా వుండాలో స్పష్టంగా చెప్పారు.

'ఈ స్క్రిప్టు ఫైనలైజ్ అయితేగాని హీరో చెల్లెలి పాత్రకి సంబంధించిన డబ్బింగ్ పూర్తికాదు...మీరు ఎప్పటికి ఇవ్వగలరు....?' అని అడిగారు.

'రేపొక్కరోజూ వదిలెయ్యండి....ఎల్లుండి కల్లా మీకు స్క్రిప్ట్ ఇచ్చేస్తాను...' అన్నాను ఎంతో విశ్వాసంతో.

'గుడ్... అలాగే ఇవ్వండి....' – అన్నారాయన.

అన్నమాట ప్రకారం గడువు మించకుండానే స్క్రిప్ట్ రాసి,



మధుసూదనరావుగారి చేతిలో పెట్టాను.

ఆయన ఆ కాగితాలు అటూ ఇటూ తిప్పి చూసి, మళ్ళీ నా చేతికే ఇచ్చి – 'చదవండి....' – అన్నారు.

నన్నే చదవమనేసరికి నాకు మరింత ఉత్సాహం వచ్చింది. రేడియో ఆర్టిస్టుగా నాకున్న ప్రజ్ఞాపాటవాలన్నిటినీ వినియోగిస్తూ, నా వాచికాభినయ ప్రావీణ్యమంతటినీ ప్రదర్శిస్తూ గుక్క తిప్పుకోకుండా చదివేశాను. ఎంత బాగా రాశానో, అంతకంటే బాగా చదివాను.... అదరగొట్టేశాను... అనుకుంటూ, ఎలా వుంది అన్నట్టుగా మధుసూదనరావుగారికేసి చూశాను.

ఆయన కాసేపు ఏమీ మాట్లాడలేదు. ఆ తర్వాత చిన్నగా నవ్వుతూ – 'బాగానే రాశారు...బాగా చదివారు గానీ, సినిమాలకి ఇటువంటి భాష పనికిరాదు....' అన్నారు.

నా గుండెల్లో రాయి పడింది.

'సినిమాల్లో ఇటువంటి పొయిటిక్ లాంగ్వేజ్ వాడకూడదు. సామాన్య ప్రజలకి అర్థం కాని పెద్ద పెద్ద మాటలూ, పెద్ద పెద్ద వాక్యాలూ వుండకూడదు.... మామూలు మాటల్లోనే కావాల్సిన ఎఫెక్ట్ తీసుకురావాలి.... వాక్యాలింకా షార్ట్‌గా... షార్ప్‌గా వుండాలి....' అని తమ అభిప్రాయాన్ని వివరంగా చెప్పారు మధుసూదనరావుగారు.

నేను చేసిన తప్పేమిటో అప్పుడు నా కర్థమైంది. నాకున్న భాషా

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

Owned, Edited, Printed and Published by Y.V.S.R.S. Sai :: Phones : 2707 1500 (0) 2707 7599 (R)
Corporate Office Address : "YADLAPATI's HOME"; 1-9-286/2/P, Vidyanagar, Hyderabad - 500 044.
Printed at Charita Impressions, 1-9-1126/B, Azamabad, Hyderabad - 500 020.




'ఒకే ఒక్క మిథునం' పుస్తకం కావలసినవారు కనీసపక్షం 10 కాపీలు కొనాలి – ఒకటి మీకూ, మిగిలిన తొమ్మిదీ మీ స్నేహితులకూ, బంధువులకూ బహూకరించడానికి!

10 కాపీలూ ₹ 300/–లకే లభ్యం! ఎమ్.ఓ/మల్టీ సిటీ చెక్/డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా ₹ 300/– పంపితే, ఖర్చులు భరించి రిజిష్టర్డు పోస్టులో పంపబడగలవు. **V.P.P. పద్ధతి లేదు!**

Cheque/DD to be drawn in favour of "VAHINI BOOK TRUST" payable at "Hyderabad" and sent to : Vahini Book Trust, 1-9-286/2/P. Vidyanagar, Hyderabad - 500 044